www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 4 మార్చి 2024
5
డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ



ఆర్‌బికెల్లో పంట నమోదు జాబితా ప్రదర్శన

ప్రజాశక్తి-మండపేట

రాయవరం మండలంలోని దాల్వ సీజన్ కు సంబంధించి పంట నమోదు జాబితాను సామాజిక తనిఖీ నిమిత్తం అన్ని రైతు భరోసా కేంద్రాల్లో ప్రదర్శించామని మండల వ్యవసాయ అధికారి కె.ప్రభాకర్ అన్నారు. ప్రతి రైతు భరోసా కేంద్రంలోనూ గ్రామసభలు నిర్వహించి పంట నమోదు జాబితాలోని పేర్లను చదివి వినిపించడం జరుగుతుందన్నారు. ఈ జాబితాలో ఎటువంటి సవరణలు చేసుకోవలసిన వచ్చినా 6వ తేదీ లోపల లిఖితపూర్వకంగా మీ రైతు భరోసా కేంద్రంలో ఉన్నటువంటి గ్రామ వ్యవస్థ సహాయకులకు ఇచ్చినట్లయితే సవరణలు చేయడం జరుగుతుందని రైతులకు వివరించారు. 6వ తేదీ అనంతరం ఎటువంటి సవరణలు చేయడానికి వీలు ఉండదని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలన్నారు. తిరిగి 7వ తేదీన తుది జాబితాను రైతు భరోసా కేంద్రాల్లో ప్రదర్శించడం జరుగుతుందన్నారు.

కలగానే కరవాక వారధి

ప్రజాశక్తి-మామిడికుదురు

మండల పరిధిలో సముద్ర తీర గ్రామమైన కరవాక దీర్ఘ కాల సమస్యలతో సతమత మవుతోంది. ప్రధానంగా శంకగు ప్తం డ్రయిన్‌పై వారధి నిర్మాణం ప్రతీ అయిదేళ్ల ఎన్నికల్లో పోటీ అభ్యర్థులకు ప్రచారాస్త్రంగా ఉపయోగపడుతోంది. హామీలు ఇవ్వడం తరువాత నిర్మాణపరంగా కదలికలు లేకపోవడం, మంజూరైన నిధులు వెనక్కి పొకుండా నిలువరించడంలో శ్రద్ధ చూపకపోవడం, వారధి కల ఎప్పటికి సాకారమవుతుందో తెలియని దుస్థితి. మామిడికుదురు మండలం శివారు సముద్రతీరంలో పాత్రంలో ఉన్న కరువాక గ్రామంలో మత్స్యకారులు ఎక్కువగా ఉన్నారు. అయితే వారు వేటాడిన మత్య సంపద ను భద్ర పరుచుకునే సౌకర్యాలు కరవయ్యాయి.

ఇబ్బందులు ఎన్నాళ్లు

కరవాక జనాభా 2680. వీరిలో 80శాతం మత్స్యకార కుటుంబాలే. వీరు బయటకు రావాలంటే శంకరగుప్తం మేజర్ డ్రయిన్ దాటాలి. గతంలో పడవ సదుపాయం ఉండేది దశాబ్దం కిందట నిలిపి వేశారు. ఇక్కడ వంతెన నిర్మించాలని 20ఏళ్లగా మొరపెట్టుకున్న పట్టించు కునేవారు కరువయ్యారు. మండలకేంద్రం మామిడికుదురు రావాలంటే మల్కిపురం మండలం గొల్లపాలెం మీదుగా 10కిలోమీటర్లు మేర చుట్టూ తిరిగి ఇబ్బందులు పడవల్సిందే.



కరవాకలో వారధి నిర్మాణస్థలం



అయిదేళ్ల క్రితం ఏర్పాటైన శిలాఫలకం

డెల్టా ఆధునికీకరణ నిధులుండి

కానరాని ఆధునికీకరణ

గోదావరి డెల్టా ఆధునికీకరణ ద్వారా గతంలో రూ.5.36కోట్లు మంజూరయ్యాయి. గతం లో 2019ఎన్నికల ముందు 9 జనవరి 2019న అప్పటి ఎంఎల్‌ఎ గొల్ల పల్లి సూర్యారావు శంకుసాపన చేశారు. ఈలోగా ఎన్నికలు రావడం ప్రభుత్వం మారడం సకాలంలో పనులు ప్రారంభం కాక పోవడం తో నిధులు మురిగిపోయాయి. దీంతో పరిసితి మళ్లీ మొదటికి వచ్చింది. స్థానికంగా ఒఎన్‌జిసి కార్య కలాపాలు ముమ్మరంగా జరుగుతున్నా వారధి నిర్మాణపరంగా ప్రజాప్రతినిధులు ఒత్తిడి తేకపోవడంతో కదలిక లేదు. జిల్లా విభజన నేపథ్యంలో కలెక్టర్ చొరవ చూపి దీర్ఘ కాలసమస్య అయిన వారధి నిర్మాణం కల సాకారమయ్యే ల చూడాలని కోరుతున్నారు. సముద్రంలో మత్స్య సంపద వేటాడి వచ్చిన చేపలు రోజూ మండల పరిధిలో గ్రామాల్లో విక్రయిస్తుంటారు. మినీ హార్బర్ నిర్మించాలన్న ప్రతిపాదన కూడా కార్యరూపం దాల్చడంలేదు. గతంలో నిర్మించిన డ్రై ఫిష్ ప్లాట్‌ఫారం శిథిలమైంది. అధికారులు వీటి పై దష్టి సారించి కార్యాచరణ రూపొందించాలని మత్స్యకారులు కోరుతున్నారు.

ప్రతిపాదనలు పంపించాం

కరవాక శంకరగుప్తం మేజర్ డ్రెయిన్‌పై వారధి నిర్మాణానికి సుమారు రూ.9 కోట్లపైబడి వ్యయమయ్యే ప్రతిపాదనలు పంపించాం. వారధి ఆవశ్యకత కలెక్టర్ కు విన్న వించాం. నిధులు మంజురైన వేంట నే పనులు చేపడతాం.

-ఆర్.నాగార్జున రావు, డిఇఇ, డ్రెయిన్స్, రాజోలు సబ్ డివిజన్

మానవ హక్కుల పరిరక్షణకు కృషి

ప్రజాశక్తి-అమలాపురం

మానవ హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మానవ హక్కుల వేదిక నాయకులు అన్నారు. మానవ హక్కుల వేదిక ఏర్పాటై 25 సంవత్సరాల పూర్తయిన సందర్భంగా ఆదివారం అమలాపురం కిరాణా మర్చంట్ హాల్ లో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ ఇక్బాల్ అధ్యక్షతన సభ నిర్వహించారు. ప్రధాన వక్తలుగా మానవ హక్కుల వేదిక వ్యవస్థాపక సభ్యురాలు కె.సుధ, ఉమ్మడి రాష్ట్ర సమన్వయ కమిటీ సభ్యులు విఎస్.కృష్ణ పాల్గొన్నారు. కె సుధ కోర్టులు ప్రజాస్వామ్యం అనే అంశం గురించి మాట్లాడుతూ న్యాయ వ్యవస్థలో విలువలు తగ్గిపో యాయని, ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదం అని అభిప్రాయపడ్డారు. అనంతరం, విఎస్.కృష్ణ హక్కుల ఉద్యమ చరిత్ర, దాని ఆవశ్యకత, నేటి సమాజం లో వాటి అవసరం గురించి వివరించారు. సమావేశం లో మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏడిద రాజేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల శ్రీని వాసరావు, జిల్లా ఉపాధ్యక్షులు చవ్వాకుల వెంకట్, తెన్నేటి నాగ రాజు, జిల్లా కమిటీ సభ్యులు పవన్, అశోక్, వెంకట్, దళిత బహుజన మహిళ శక్తి కన్వీనర్ కె.రాజమణి, పౌర హక్కుల సంఘం జిల్లా కన్వీనర్ జిల్లెళ్ళ మనోహ ర్, మత్స్యకార సంఘం నాయకులు తదితరు లు పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న మానవ హక్కుల వేదిక నాయకులు

రసాభాసగా టిడిపి విస్తృతస్థాయి సమావేశం

ప్రజాశక్తి-రామచంద్రపురం

టిడిపి విస్తృతస్థాయి సమావేశం ఆదివారం రాత్రి రసాభాసగా మారి ఉద్రిక్తతలకు దారి తీసింది. టిడిపి, జనసేన పార్టీలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్న ఈ సభలో వాసంశెట్టి సుభాష్ కు టిడిపి టిక్కెట్ ఇవ్వొద్దని, అతనికి టిక్కెట్ ఇస్తే ఊరుకోమని పలువురు కార్యకర్తలు సమావేశంలో ప్లకార్డులు ప్రదర్శించి ఆందోళనకు దిగారు.

టిడిపి ఇన్‌ఛార్జి రెడ్డి సుబ్రహ్మణ్యం, జనసేన ఇన్‌ఛార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ కలిసి పనిచేయాలని మాట్లాడు తున్నప్పటికీ కార్యకర్తలు సుభాష్ టిక్కెట్ ఇవ్వొద్దు అంటూ ప్రసంగాలను అడ్డుకున్నారు. వాసంశెట్టి సుభాష్ కు వ్యతిరేకంగా ప్లకార్డ్స్ ప్రదర్శించి శుభాష్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సుభాష్‌కు టికెట్ ఇవ్వద్దని పెట్రోల్ పోసుకున్న టిడిపి అభిమాని వనుం చంటిబాబు ఆత్మహత్యాయత్నం ప్రయత్నం చేశాడు. దీంతో సమావేశం ఉద్రిక్తతలకు దారి తీసింది. అనంతరం ఫ్లెక్సీలను, కుర్చీలను టిడిపి, జనసేన కార్యకర్తలు తగలబెట్టారు. టిడిపి ఇన్చార్జ్ రెడ్డి సుబ్రహ్మణ్యం, జనసేన ఇంచార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, కాదా వెంకటరమణ, రేవు శ్రీను, తదితర స్థానిక నాయకులకే టిక్కెట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మొత్తం అధిక సంఖ్యలో పాల్గొన్న ఇరువర్గాల కార్యకర్తలు ఆందోళనకు దిగడంతో రాత్రి 8 గంటల వరకు ఉద్రిక్తత పరిస్థితులు కొనసాగాయి.



ప్లకార్డులు ప్రదర్శిస్తున్న ఆందోళనకారులు



ఫ్లెక్సీలు,కుర్చీలు తగలబెడుతున్న టిడిపి, జనసేన కార్యకర్తలు

నేడు యథావిధిగా స్పందన

ప్రజాశక్తి-అమలాపురం

స్థానిక కలెక్టరేట్‌లోని గోదావరి భవన్‌లో సోమవారం జిల్లా స్థాయి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక స్పందన జగనన్నకు చెబుదాం కార్యక్రమం యథావిధిగా జరుగుతుందని కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్జీ దారులు తమ సమస్యలను జిల్లా యంత్రాంగం దృష్టి కి తీసుకువచ్చి పరిష్కార మార్గాలు కోరాలన్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం

ప్రజాశక్తి -మామిడికుదురు

గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ప్రభు త్వం పనిచేస్తోందని రాజోలు ఎంఎల్‌ఎ రాపాక వరప్రసాద్ అన్నారు. జల జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ తాగునీరు అందించే పైప్ లైన్ నిర్మాణ పనులకు ఆదివారం భూమిపూజచేశారు. కార్యక్రమంలో ఎంపిపి కుసుమ వనజకుమారి, సర్పంచ్ గుబ్బల గీతా భవాని తదితరులు పాల్గొన్నారు.




పాలగుమ్మిలో విద్యార్థులను, గైడ్ టీచర్‌ను అభినందిస్తున్న పాఠశాల సిబ్బంది

రాష్ట్రస్థాయికి ఎంపికైన 'కోనసీమ టూర్స్'

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

వ్యవస్థాపక మనస్తత్వ అభివృద్ధి కార్యక్రమం (ఇఎండిపి)లో భాగంగా పాలగుమ్మి జెడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థులు తయారుచేసిన కోనసీమ టూర్స్ యాప్‌కు ద్వితీయ స్థానం అలాగే రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు స్కూల్ హెచ్ఎం గుంట్రు వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం హెచ్ఎం మాట్లా డుతూ ఈ నెల 6వ తేదీన న్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాఠశాల విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. ఈ నెల 1వ తేదీన కొత్తపేటలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన 'కోనసీమ టూర్స్ యాప్'కు ద్వితీయ స్థానం వచ్చిందని అన్నారు. ఎపి ప్రభుత్వం స్టేట్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ ట్రయినింగ్(ఎస్ఇఆర్‌టి) ఇఎండిపి ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు. దీనివల్ల విద్యార్థులలో పారిశ్రామిక మనస్తత్వం పెరుగుతుందని అన్నారు. ఈ ప్రాజెక్టు తయారు చేసిన విద్యార్థులు కె.జయేంద్ర, సిహెచ్.లోకేష్, పాఠశాల గైడ్ టీచర్ ఎ. బి. చంద్రావతి లను పాఠశాల ప్రధానో పాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

కార్టూ'నిజం'



బాలయోగికి ఘన నివాళి

మాజీ లోక్‌సభ స్పీకర్ జిఎంసి బాలయోగి వర్ధంతిని ఆదివారం డాక్టర్ బిఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో టిడిపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలుసేవా కార్యక్రమాలు నిర్వహించారు. బాలయోగి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

అమలాపురం జిఎంసి బాలయోగి వర్ధంతి సందర్భంగా టిడిపి, జనసేన నాయకులతో కలిసి టిడిపి అమలాపురం పార్లమెంటు ఇన్చార్జ్ హరీష్ స్థానిక బాలయోగి ఘాట్ వద్ద లోక్‌సభ మాజీ స్పీకర్ జిఎంసి బాలయోగి విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం హరీష్ మాట్లాడుతూ తన తండ్రి ఆశయాలను కొనసాగిస్తానని అన్నారు. ఈ సందర్భంగా ఉచిత మెగా విద్య శిబిరం ఏర్పాటు చేశారు. సుమారు 500 మందికి పైగా సూపర్ స్పెషాలిటీ వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు, అభిమానులు పాల్గొన్నారు. **అయినవిల్లి** రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసి,నిర్మాణాత్మక ప్రగతిని సాధించిన లోక్ సభ మాజీ స్పీకర్ జియంసి బాలయోగి చిరస్మరణీయుడు అని జియంసి బాలయోగి చారిటబుల్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు గంగుమళ్ళ శ్రీనివాస్ పేర్కొన్నారు.జిఎంసి బాలయోగి వర్ధంతి సందర్భంగా అయినవిల్లి మండలంలోని కె.జగన్నాథపురంలోని ఉమామహేశ్వర ఉన్నత పాఠశాల ఆవరణలో గల బాలయోగి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో బాలయోగి ట్రస్ట్ చారిటబుల్ సభ్యులు అక్కిశెట్టి దుర్గారావు, జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు గనిశెట్టి వెంకటేశ్వరరావు, నల్లా సత్తిబాబు,సూదా వెంకన్న, లంక కిష్టయ్య,టిడిపి నాయకులు శీలం వెంకన్న బ తదితరులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం** నగర పంచాయతి పరిధిలోని స్థానిక బుద్ధ పార్కు ఆవరణలో జిఎంసి బాలయోగి విగ్రహానికి దాట్ల సుబ్బరాజు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌ఎ చెల్లి వివేకానంద, గుత్తుల సాయి చెల్లి, అశోక్, రమణ కుమార్ నాగిడి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **మామిడికుదురు** పాశర్ల పూడి కొండాలమ్మ సెంటర్ బాలయోగి విగ్రహానికి మండల పార్టీ అధ్యక్షులు ముల్లేటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన పూలమాలలు వేసి నివాళులర్పించారు కార్యక్రమంలో అల్లూరు గోపిరాజు మద్దాల పెద్దకాపు కోలా సత్తిబాబు,చుట్టుగుళ్ళ కిషోర్, గంధం భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు. **ఐ.పోలవరం** మండలంలో పాతఇంజరంలో జియంసి బాలయోగి వర్ధంతిని టిడిపి గ్రామ కమిటి అధ్యక్షులు పేరాబత్తుల వెంకట రమణ ఆధ్వర్యంలో జరిగింది. మాజీ ఎంఎల్‌ఎ చెల్లి వివేకానంద అధ్యక్షత వహించారు. ముమ్మిడివరం నియోజకవర్గ టిడిపి, జనసేన పార్టీల ఉమ్మడి ఎంఎల్‌ఎ అభ్యర్థి దాట్ల సుబ్బరాజు, ముఖ్యమైన నాయకులు పాల్గొని బాలయోగి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ముదునూరి రామలింగరాజు ఆర్థిక సాయంతో అయిదుగురు వికలాంగులకు ఏర్పాటు చేసిన వీలు ఛైర్స్‌ను టిడిపి జిల్లా వికలాంగుల అధ్యక్షులు జంపన రామభద్రరాజు సమక్షంలో దాట్ల సుబ్బరాజు చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాగిడి నాగేశ్వరరావు, నడింపల్లి సుబ్బరాజు, సాగిరాజు సూరిబాబురాజు, బీర సత్యకుమారి, సాకా సీతాదేవి, దాసరి జగదీశ్వరి తదితరులు పాల్గొన్నారు. **అంబాజీపేట** మండల పరిషత్ కార్యాలయం వద్ద బాలయోగి విగ్రహానికి మండల టిడిపి, జనసేన నాయకులు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టిడిపి అధికార ప్రతినిధి సత్యనారాయణ మాట్లాడుతూ పార్లమెంటు స్పీకర్ పదవికి వన్నెతెచ్చిన మహా నాయకుడు జిఎంసి.బాలయోగి అని అన్నారు. కోనసీమకు జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చిన బాలయోగికే దక్కుతుందన్నారు. నేటి రాజకీయ నాయకులు బాలయోగిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో గుడాల ఫణి, శిరిగినీడి వెంకటేశ్వరరావు, జివి.రాఘవులు, అరిగెల బలరామమూర్తి, చిన్నం బాలవిజయరావు, పెదపూడి శ్రీనివాసరావు, యడ్లపల్లి తుక్కియ్య, రావణం రాము, ఎం.తాతాజీ, టిడిపి జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



అమలాపురంలో బాలయోగి విగ్రహానికి టిడిపి నాయకుల నివాళి



ముమ్మిడివరంలో బాలయోగి విగ్రహం వద్ద టిడిపి నాయకుల నివాళి



అంబాజీపేటలో బాలయోగి విగ్రహానికి టిడిపి, జనసేన శ్రేణుల నివాళి



పాతయింజరంలో వికలాంగులకు వీల్ ఛైర్స్ పంపిణీ చేస్తున్న సుబ్బరాజు

పోలియో రహిత సమాజమే లక్ష్యం



మండపేట మండలం ఏడిదలో పోలియో చుక్కలు వేస్తున్న సర్పంచ్ ఆశీర్వాదం

జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమ ం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా 0 నుంచి అయిదేళ్ల లోపు చిన్నారులకు ఏర్పాటుచేసిన కేంద్రాల్లో పల్స్ పోలియో చుక్కులు వేశారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని చిన్నారుకు పోలియోచుక్కలు వేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పోలియో రహిత సమాజమే లక్ష్యమని దీని కోసం ప్రతి ఒక్కరూ కృషిచేయాలన్నారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

అమలాపురం పేరూరు పిహెచ్‌సి నారాయణపేట నందు స్థానిక అర్బన్ సెంటర్ వడ్డిగూడెం, చెయ్యేరు జాతర నందు చిరయానం వలస కార్మిక ప్రాంతాల నందు పల్స్ పోలియో చుక్కలు మందు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎం దుర్గా రావు దొర వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పోలియో వైరస్‌కు వ్యతిరేకంగా ఐదేళ్లలోపు పిల్లలందరికీ టీకాలు వేయడమే లక్ష్యంగా పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించడ జరుగుతోందని తెలిపారు.. 3న పోలియో చుక్కలు వేయించుకోలేక పోయిన పిల్లల వివరాల్ని తీసుకుని 4, 5 తేదీల్లో ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేయనున్నారన్నారు. 6న మొబైల్ టీమ్స్ ఇంటింటి సర్వే చేపట్టి వ్యాక్సిన్ వేయించుకోని వారికి వ్యాక్సిన్ వేస్తారన్నారు. కార్యక్రమంలో మున్సి పల్ చైర్ పర్సన్ రెడ్డి సత్య నాగేంద్ర మణి, మున్సిపల్ కమిషనర్ ఎస్ మనోహర్ వైద్య సిబ్బంది తది తరులు పాల్గొన్నారు. పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా మండలంలోని కొత్తలంక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 17 బూత్ లలో పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహించారు. స్థానిక పిహెచ్ సి వద్ద వైద్యాధికారిని శ్రీ పూజా చిన్నారులకు రెండు చుక్కల పోలియో వ్యాక్సిన్ వేసి ప్రారంబించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిహెచ్ సి పరిధిలో 2412 మంది ఐదేళ్ల లోపు చిన్నారులకు గాను 2378 మందికి పోలియో చుక్కలు వేసి 98.32 శాతం లక్ష్యాన్ని చేరుకోవడం జరిగిందన్నారు. ఆరోగ్య కార్యకర్తలు ఆశా వర్కర్ల అంగన్ వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొ న్నారు. **అంబాజీపేట** ఐదేళ్ల లోపు పిల్లలందరికీ విధిగా పోలియో చుక్కలు వేయించాలని పిహెచ్ వైద్యాధికారులు వి.గౌతమి, కెఎన్.శ్రీనివాస్ కోరారు. అంబాజీపేట పిహెచ్‌సి ల పరిధిలో 2,407 మంది పిల్లలకు గాను 99 శాతం మందికి పోలియో చుక్కలు వేయడం జరిగిందన్నారు. ఎవరూ పోలియో బారిన పడకుండా పూర్తిస్థాయిలో తగిన చర్యలు తీసుకుంటున్నామని ముక్కామల పిహెచ్‌సి వైద్యాధికారిణి ఎ. ఇంద్రావతి అన్నారు. 2,527 మంది గాను 97శాతం పూర్తి చేయడం జరిగింద న్నారు. మిగిలిన వారికి సోమ,మంగళ వారాలు ఇంటింటికి వెళ్లి చుక్కలు పడని వారికి 100 శాతం పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్‌పిటిసి సభ్యురాలు బూడిద వరలక్ష్మి, సర్పంచ్ లు నాగాబత్తుల శాంతాకుమారి,జల్లి బాలరాజు, పేరాబత్తుల రామలింగరాజు, మద్దింశెట్టి దొరబాబు, బండారు వెంకటలక్ష్మి, కాంద్రేగుల శ్రీనివాసరావు, దొంగ నాగేశ్వరరావు, ఎంపిటిసి సభ్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. **రామచంద్రపురం** ఆదివారం ద్రాక్షారామ లో జరిగిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని మండల పరిషత్ అధ్యక్షులు అంబటి భవాని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలియో రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రభుత్వం ప్రజలు సంయుక్తంగా కృషి చేయాలన్నారు. కె.గంగవరం మండలంలో జరిగిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని కె.గంగవరం ఎంపిపి పంపన నాగమణి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ద్రాక్షారామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ ద్రాక్షారం ఆరోగ్య కేంద్ర వైద్యులు ప్రశాంతి పాల్గొన్నారు. రామచంద్రపురం, కె.గంగవనం మండలంలోని అన్ని గ్రామాల్లోనూ పల్స్ పోలియో కార్యక్రమాలు జరిగాయి. వెంకటాయపాలెం గ్రామంలో సర్పంచ్ ఎల్లమెల్లి సతీష్ కుమారి, కూళ్ల గ్రామంలో సర్పంచ్ చిల్లీ నాగేశ్వరరావు, తామర పల్లెలో సర్పంచ్ తోకల మంగ శ్రీనివాస్, ఎర్ర పోతవరంలో పిల్లి రాంబాబు, కె.గంగవరంలో కోటి వెంకట్రావు పల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభించారు. ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు , ఆసుపత్రి స్టాఫ్ పాల్గొన్నారు. **మండపేట** ఏడిద గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమాన్నిగ్రామ సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు వచ్చే అనేక వ్యాధుల్లో పోలియో ఒకటి. ఇది వస్తే, పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి తగ్గి, కాళ్లు, చేతులూ వంకర అవుతాయి. ఇది అంటువ్యాధి కాదన్నారు. దీన్ని రాకుండా చెయ్యడానిక పల్స్ పోలియో చుక్కలను 0 నుంచి 5 ఏళ్ల వయసు లోపు పిల్లలకు ఏటా ఒక రోజు ఉచితంగా ప్రభుత్వం అందిస్తుందన్నారు. అనంతరం వైద్య ఆరోగ్య సిబ్బందితో కలిసి చిన్నారులకు ఆయన పోలియో చుక్కలు వేశారు.



రామచంద్రపురం మండలద్రాక్షారామ పోలియోచుక్కులువేస్తున్న ఎంపిపి భవాని



అమలాపురంలో పోలియో చుక్కలు వేస్తున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి



పుల్లేటికుర్రులో పోలియో చుక్కలు వేస్తున్న సర్పంచ్, వైద్యాధికారి ఇంద్రావతి

నేరాలు ఘోరాలు

ఎఎన్‌ఎం అదృశ్యంపై కేసు నమోదు



ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలోని నీలాద్రిరావు పేట గ్రామంలో ఎఎన్‌ఎంగా పనిచేస్తున్న మహిళ అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎన్.రామకృష్ణ తెలిపారు. మండలంలోని మల్లేపల్లి గ్రామానికి చెందిన సిద్ద రామకృష్ణ కుమార్తె సిద్ద కనకదుర్గ వెంకటలక్ష్మికి నీలాద్రిరావు పేట గ్రామానికి చెందిన వ్యక్తితో వివాహం జరిగింది. అయితే భర్త గతంలో మృతి చెందగా, కుమారుడు ఆరు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. తన గృహంలో ఉంటూనే ఎఎన్‌ఎంగా నీలాద్రిరావు పేటలో సచివాలయంలో ఎఎన్‌ఎం విధులు నిర్వర్తిస్తుంది. శనివారం మధ్యాహ్నం 12:45 గంటలకు ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఆమె తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆమె ఫోన్ స్విచ్ ఆఫ్ వస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఆమె ఆచూకీ తెలిసిన వారు 9440904841, 08852294100 నెంబర్లకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ కోరారు.

పిడిఎస్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

ఎటువంటి అనుమతులు లేకుండా నిల్వ చేసిన పిడిఎస్ బియ్యాన్ని ఎస్ఐ ఎస్.శ్రీనివాస్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. మండలంలోని ర్యాలీ గ్రామంలో అక్రమంగా పిడిఎఫ్ బియ్యాన్ని నిల్వ చేశారన్నా సమాచారంతో పోలీసులు ఆదివారం మద్దుల వెంకటేశ్వరరావుకు చెందిన బియ్యం షాపును తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో 743 కేజీల పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని రెవెన్యూ శాఖకు అప్పగించారు. ఈ మేరకు నిందితునిపై చీటింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి దాడి

ప్రజాశక్తి - గండేపల్లి

ఇంటి వద్ద నిద్రిస్తున్న మహిళపై గుర్తు తెలియని వ్యక్తి దాడికి పాల్పడ్డాడు. ఈ మేరకు ఆ మహిళ కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎన్.రామకృష్ణ తెలిపారు. మండలంలోని మల్లేపల్లి గ్రామానికి చెందిన ఆలేటి రామకృష్ణ, అతని భార్య ఆలేటి లక్ష్మి శనివారం రాత్రి 11 గంటల సమయంలో ఇంటి గుమ్మం వద్ద నిద్రిస్తున్నారు. ఆ సమయంలో గుర్తు తెలియని వ్యక్తి కర్రతో లక్ష్మీ తలపై బలంగా కొట్టి పారిపోయాడు. ఆమెకు బలమైన గాయం కావడంతో రాజమహేంద్రవరంలోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించారని తెలిపారు. ఈ మేరకు నమోదు అయిన కేసుపై దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

ప్రజాశక్తి - చాగల్లు

మండలంలోని చిక్కాల గ్రామ శివారులో శనివారం సాయంత్రం పేకాట ఆడుతున్న శిబిరంపై దాడిచేసినట్లు ఎస్ఐ పి.నాగరాజు తెలిపారు. పేకాట ఆడుతున్నట్లు వచ్చిన సమాచారంతో తమ సిబ్బందితో కలిసి దాడి చేశామని, ఈ దాడిలో ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారి నుంచి రూ.5,300 నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ నాగరాజు మాట్లాడుతూ మండలంలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సారా బట్టీలపై పోలీసుల దాడులు

ప్రజాశక్తి - సీతానగరం

మండలంలోని బొబ్బిల్లంక, ముగ్గళ్ళ గ్రామాల లంక ప్రాంతాల్లో ఆరు నాటు సారా స్థావరాలపై స్థానిక ఎస్ఐ టి.రామకృష్ణ సిబ్బందితో కలిసి ఆదివారం మెరుపు దాడులు చేశారు. ఈ దాడుల్లో సారా తయారీకి సిద్ధం చేసిన 8200 లీటర్లు పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. సారా తయారీకి ఉపయోగించే 41వాటర్ డ్రమ్ములను, సారా తయారీకి ఉపయోగించే పాత్రలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల రాకతో సారా తయారీదారులు అక్కడి నుంచి పరారయ్యారని ఎస్ఐ రామకృష్ణ వెల్లడించారు. ఎవరైనా అక్రమ మద్యం రవాణా చేసినా, అక్రమ మద్యం తయారీ చేసినా, కోడిపందాలు, పేకాట, జూదం, గంజాయి రవాణా వంటివి నిర్వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని, అటువంటి నేరాలకు సంబంధించిన సమాచారాన్ని 9440904832 నెంబర్‌కు తెలియచేయాలని కోరారు.

పకడ్బందీగా 10వ తరగతి పరీక్షలు

డిఇఒ కె.వాసుదేవరావు



ముఖాముఖి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఈ నెల మార్చి 18వ తేదీ నుంచి 30వ తేదీ వరకు 10వ తరగతి పరీక్షలు జరగనున్నాయని, ఈ పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి కె.వాసుదేవరావు తెలిపారు. 'ప్రజాశక్తి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడారు. పకడ్బందీగా, పారదర్శకంగా, నిస్పక్షపాతంగా పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది 10వ తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా కృషి చేస్తున్నామన్నారు.

జిల్లా వ్యాప్తంగా 30116 మంది విద్యార్థులు

2024 మార్చి 18 నుంచి నిర్వహించే 10వ తరగతి పరీక్షలకు సంబంధించి మొత్తం 30116 మంది హాజరుకానున్నారు. వీరిలో బాలురు 15819 మంది, బాలికలు 14297 మంది ఉన్నారు. వీరిలో రెగ్యులర్, ప్రయివేట్ విద్యార్థినీ విద్యార్థులు 29,990 మంది కాగా, ఒఎస్ఎస్‌సి ప్రయివేట్ విద్యార్థినీ, విద్యార్థులు 126 మంది ఉన్నారు. విద్యార్థి భవిష్యత్తుకు పదో తరగతి తొలి మెట్టు. ఈ తరుణంలో పకడ్బందీగా పరీక్షలు నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం. పాఠశాలలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక శిక్షణను అందించాం. ప్రభుత్వం అందించిన స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేసి పరీక్షలకు సన్నద్ధం చేశాం. పిల్లలు స్వేచ్ఛాయుత వాతావరణంలో పరీక్షలు రాసేలా ఏర్పాట్లు చేశాం.

137 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు

జిల్లాలో 137 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశాం. ప్రతి రోజూ ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 వరకు జరుగనున్నాయి. విద్యార్థులను 8.45కు కేంద్రాల్లోకి అనుమతిస్తాము. ఆలస్యంగా వచ్చిన వారిని కేంద్రంలోకి అనుమతించేది లేదు. పరీక్షా కేంద్రాలను ముందుగానే ఒకసారి తనిఖీ చేసి లోటుపాట్లు ఉంటే ముందుగానే చక్కదిద్దనున్నాము. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద ఒఆర్ఎస్ ప్యాకెట్లు, బిపి, షుగర్ చెక్ చేసే పరికరాలు, అత్యవసర మందులతో వైద్యారోగ్యశాఖ సిబ్బంది ఒకరు అందుబాటులో ఉంటారు.

కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

జిల్లాలో 5 సమస్యాత్మక పరీక్షా కేంద్రాలను గుర్తించాం. ఆయా కేంద్రాల వద్ద ప్రత్యేకమైన నిఘా ఏర్పాట్లు చేపట్టనున్నాము. మాస్ కాపీయింగ్‌ను నిరోధించేందుకు 5 ఫ్లయింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేయనున్నాము. స్క్వాడ్ ప్రతిరోజూ ఆయా కేంద్రాలను తనిఖీ చేస్తారు. అలాగే సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక దృష్టిపెట్టనున్నాము. పరీక్షల విధుల్లో ఉన్నవారు మినహా బయటి వ్యక్తులను కేంద్రాల్లోకి అనుమతించరు. దివ్యాంగులకు అవసరమైతే స్క్రైబ్‌ను ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం కల్పించాం. డిఒలు 137, ఎడిఇలు 6, ఇన్విజిలేటర్స్ 1255, స్క్వాడ్స్ 5, సి- కార్ కస్టోడియన్స్ 19 నియమించాము.

పక్కా ప్రణాళికతో పరీక్షలకు విద్యార్థులు సిద్ధం

10వ తరగతి పరీక్షలకు విద్యార్థులను ప్రణాళికా బద్ధంగా సిద్ధం చేశాము. తొలుత విద్యార్థులలో అభ్యసనా సామర్థ్యాన్ని గుర్తించి ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. అదేవిధంగా ప్రతి రోజూ పరీక్షల నిర్వహణ ద్వారా విద్యార్థులలో పరీక్షల పట్ల భయం దూరం చేశారు. 10వ తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా కృషి చేశాము.

టెన్త్ విద్యార్థులకు పరీక్ష కిట్ల అందజేత



కిట్లు అందిస్తున్న ఎస్సి,ఎస్టి సంక్షేమ సంఘం

ప్రజాశక్తి-అంబాజీపేట

గంగలకుర్రు హైస్కూల్ టెన్త్ విద్యార్థులకు అంబాజీపేట ఎస్సి, ఎస్టి సంక్షేమ సంఘం సభ్యులు పరీక్షలకు అవసరమయ్యే జామెంట్రీ బాక్స్ తదితర వస్తువులు అందజేశారు. పరీక్షలు బాగా రాసి ప్రథమ శ్రేణిలో ఉత్తమ స్థాయిలో మార్కులు సాధించాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కోనసీమ ఎస్సి, ఎస్టి సంక్షేమ సంఘం వి.సత్య నారాయణ, టి.రామ కుమారి, హాస్టల్ వార్డెన్ బివివి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మరో రెండు రోజులు పల్స్ పోలియో

ప్రజాశక్తి-తాళ్లపూడి

మరో రెండు రోజులపాటు చిన్నారులకు పోలియో చుక్కలు అందించేందుకు మొబైల్ టీములు ఏర్పాటు చేశామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంకటేశ్వరరావు తెలిపారు. తాళ్లపూడి మండలం వేగేశ్వరపురం ఉన్నత పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన పోలియో చుక్కల కేంద్రాన్ని ఆదివారం ఆయన సందర్శించారు. సిబ్బంది నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా లక్షా 60 వేల పోలియో కేంద్రాల ద్వారా కోటీ 90 లక్షల 470 మంది చిన్నారులకు పోలియో చుక్కలు అందించేందుకు ఆదివారం ఏర్పాటు చేశామని తెలిపారు. ఆయన వెంట ఆరోగ్య శాఖ సిబ్బంది కపావరం తదితరులు ఉన్నారు.

పాత్రికేయునికి సహచరుల ఆర్థిక సాయం

ప్రజాశక్తి-గోకవరం

గోకవరం సంజీవయ్య నగర్‌కు చెందిన పాత్రికేయుడు బాతు ఆనంద్‌కు అనారోగ్యంగా ఉండడంతో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యాన ఆదివారం రూ.15 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పండు, టింకు, రాజా, జిఎస్‌బి భద్రరావు, సింహాచలం, శివరామకృష్ణ, రాజు, జయరాజు, ఆనంద్, గుబ్బరాజు, ప్రసాద్ పాల్గొన్నారు.

కాపు జెఎసి అధ్యక్షునిగా నామన

ప్రజాశక్తి-తాళ్లపూడి

కొవ్వూరు నియోజకవర్గ కాపు జెఎసి అధ్యక్షునిగా తాళ్లపూడికి చెందిన నామన సత్యనారాయణ నియమితులయ్యారు. కాపు జెఎసి చైర్మన్ అమ్మ శ్రీనివాస్ నాయుడు నుంచి తనకు నియామక పత్రాలు అందాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాపుల ఐక్యత, సంక్షేమానికి ఎల్లవేళలా కృషి చేస్తానని చెప్పారు.

నిరుపయోగంగా చేతిపంపు

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం



వినియోగంలో లేని చేతి పంపు

స్థానిక మండల పరిషత్ కార్యాలయ విద్యాశాఖ భవనం వద్ద ఉన్న చేతి పంపు మరమ్మతుకు గురై ఏళ్లు గడుస్తున్నా అధికారులు నేటికీ పట్టించుకోలేదు. ఇటీవల కాలంలో వేరువేరుగా మరుగుదొడ్లు నిర్మించి చేతిపంపు వద్ద ఉన్న మోటారును వాటర్ ట్యాంక్ వినియోగించి, కుళాయి సౌకర్యం కల్పించడంతో ఈ చేతి పంపును పట్టించుకోలేని నాధుడే కరువయ్యారు. విద్యాశాఖ కార్యాలయంలో సమావేశాలు నిర్వహించేటప్పుడు, సామూహిక భోజనం కార్యక్రమాలు ఏర్పాటు చేసినప్పుడు, తాగునీరు లేక అనేక ఇబ్బందులు పడే సందర్భాలు ఏర్పడుతున్నాయి. మరుగుదొడ్డిలో ఉన్న కుళాయిలను వినియోగించడానికి ఇష్టపడని వారు ఈ చేతి పంపునే వినియోగించేవారు. ఈ చేతి పంపు కూడా నిరుపయోగంగా ఉండటంతో తాగడానికి నీళ్లు లేక అవస్థలు పడుతున్నారు. అధికారులు స్పందించి చేపంపును వినియోగంలోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు.

రాజకీయ చైతన్య సభ విజయవంతానికి పిలుపు

ప్రజాశక్తి-ఆలమూరు

రావులపాడులో ఈ నెల 7న నిర్వహించనున్న మాదిగల రాజకీయ చైతన్య సభను విజయవంతం చేయాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుంగ సంజయ్ మాదిగ పిలుపునిచ్చారు. ఆదివారం గుమ్మిలేరులో చైతన్య సభ కరపత్ర ఆవిష్కరణకు ఆయన హాజరై కరపత్రాన్ని విడుదల చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బజ్జింగి సుధాకర్ మాదిగ, ఇంచార్జ్ తాతపూడి మూర్తి మాదిగ, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బుంగ సునీల్ దత్తు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

శెట్టిబలిజ ఆప్షన్ తొలగింపుపై టిడిపి నిరసన

ప్రజాశక్తి -మామిడికుదురు

శెట్టిబలిజలకు ప్రభుత్వం జారీచేసే సర్టిఫికెట్ల విషయంలో ఆప్షన్ తొలగించడంతో అన్యాయం జరుగుతుందని మండల టిడిపి అధ్యక్షులు మొలేటి శ్రీనివాస్ ప్రభుత్వ తీరు పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పాశర్లపూడిలో ఆదివారం ప్రభుత్వ తీరు పై పార్టీ శ్రేణులు నిరసన వ్యక్తం చేశారు దీన్ని వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఒసి, ఎస్‌సి సామాజిక వర్గాలు పాల్గొని మద్దతు తెలిపారు.

టిడిపి ఆధ్వర్యంలో 'బాబు ష్యూరిటీ'

ప్రజాశక్తి-కొత్తపేట

పలివెల గ్రామంలో చప్పిడివారిపాలెం, రజకులపేట, చినపేట, అరుంధతిపేట, ఎస్‌టి ఏరియాల్లో బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. నియోజకవర్గ టిడిపి, జనసేన పార్టీల ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థి బండారు సత్యానందరావు పాల్గొన్నారు. గ్రామంలో ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కొత్తపేట మండల, పలివెల గ్రామ శివారు గ్రామాల్లోని నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరికలు

మోడేకుర్రు గ్రామ పంచాయతీ శివారు కడలివారిపాలెంలో గ్రామ టిడిపి ఆధ్వర్యంలో వైసిపిని నుంచి భారీగా టిడిపిలో ఆదివారం చేరారు. వీరికి బండారు సత్యానందరావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరినవారంతా టిడిపి,జనసేన అధికారం వచ్చేలా కషి చేయాలని కోరారు. అందరికీ సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

సమస్యల పరిష్కారానికి సంక్షేమ సంఘం కృషి



చైర్మన్‌ను సత్కరిస్తున్న సంక్షేమ సంఘం నాయకులు

ప్రజాశక్తి-ముమ్మిడివరం

ఉద్యోగుల విధి నిర్వహణలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించడంలో ఎపి షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం కృషి చేస్తుందని అధ్యక్షుడు మట్టా శ్రీనివాస రావు పేర్కొన్నారు. నగర పంచాయతీ పరిధిలోని అంబేద్కర్ కన్వెన్షన్ హాలు నందు ఆదివారం సంఘం సహాయ కార్యదర్శి పెట్టా శివ ప్రసాద్ అధ్యక్షతన షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం(ఎస్ 16) సమావేశం జరిగింది. శ్రీనివాస రావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమంతో పాటు, వృత్తిపరమైన సవాళ్లను పరిష్కరించడంలో సంఘం ముందుంటుందని హామీనిచ్చారు. అనంతరం అంబేద్కర్ కన్వెన్షన్ భవన నిర్మాణానికి నిధులు కేటాయించి, పూర్తి చేయడానికి సహకరించిన ఎంఎల్ఎ పొన్నాడ సతీష్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలియజేసింది. మంజూరైన నిధులను సక్రమంగా సద్విని యోగం చేసి కన్వెన్షన్ భవనాన్ని సుందరంగా తీర్చిదిద్దిన నగర పంచాయతీ చైర్మన్ కమిడీ ప్రవీణ్ కుమార్‌ను సంఘం సత్కరించింది. ఈ కార్యక్రమ ంలో కె.వెంకటాచారి, జె.బాలకృష్ణ, లక్ష్మణ్ కుమార్, డాని యెల్ అబ్బులు ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

బాలికకు వేధింపులు. న్యాయం చేయాలని ధర్నా

ప్రజాశక్తి-మండపేట

బాలికను వేధించిన ఘటనపై బాలిక బంధువులు నాయ్యంచేయాలని ధర్నాచేశారు. కేశవరం గ్రామంలో 9వ సంవత్సరాల వయస్సు గల బాలిక 4 వ తరగతి చదువుతోంది. ఈ బాలికను మూడురోజుల క్రితం లైంగికంగా వేధించిన ఎంపిపి కారు డ్రయివర్‌గా పనిచేస్తున్న కూసు ప్రసాద్ క్షమాపణ చెప్పాలని బాలిక కుటుంబ సభ్యులు కేశవరంలో రోడ్డుపై ధర్నా చేశారు. దీంతో అక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. విషయం తెలుసుకున్న రూరల్ పోలీసులు అక్కడకు చేరుకుని ఏదైనా సమస్య ఉంటే కేసు పెట్టుకోవాలని ట్రాఫిక్ ఆపడం సరికాదని నచ్చచెప్పి ట్రాఫిక్ క్లియర్ చేశారు.

దీంతో గ్రామ పెద్దలు కలగజేసుకుని, చిన్నారి కుటుంబ సభ్యులకు న్యాయం జరిగేలా చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా చిన్నారి కుటుంబ సభ్యులు విలేకరులతో మాట్లాడుతూ తొమ్మిది సంవత్సరాల చిన్నారిని బండి ఎక్కమని వేధిస్తూ వెంటపడిన ఇటువంటి దుర్మార్గుడిని ఉపేక్షించకూడదన్నారు. అందుకనే మీడియా ద్వారా సమస్యను అందరి దృష్టికి తీసుకువస్తున్నామని అన్నారు. బాలిక పట్ల వేధింపులకు పాల్పడిన కూసు ప్రసాద్ బహిరంగంగా క్షమాపణ చెప్పించాలని డిమాండ్ చేశారు.

చంద్రబాబు సభను విజయవంతం చేయండి

ప్రజాశక్తి - జగ్గంపేట



సమావేశంలో మాట్లాడుతున్న జ్యోతుల నెహ్రూ

ఈ నెల 9న ప్రత్తిపాడులో నిర్వహించే చంద్రబాబు భారీ బహిరంగ సభను ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ పిలుపునిచ్చారు. మండలంలోని ఇర్రిపాకలో ఆయన మాట్లాడు తూ మానవ ప్రయత్నం చేస్తే ఏదైనా సాధించగలమని నిరూపించిన కార్య క్రమమే ఈ మహా రుద్రాభిషేకమని అన్నారు. ప్రత్తిపాడులో జరిగే కార్యక్రమానికి జగ్గంపేట నియోజకవర్గం నుంచి సుమారు 20 వేల మంది టిడిపి, జనసేన శ్రేణులు తరలివెళ్లేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. 9వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు సోమవరం గ్రామంలో వెంకటేశ్వర స్వామి ఆలయం వద్దకు చేరుకోవాలని, అక్కడ నుంచి బయలుదేరి ప్రత్తిపాడు బహిరంగ సభకు వెళ్లాలని అన్నారు. ప్రతి గ్రామానికి టిడిపి నాయకులు, కార్యకర్తలు వెళ్లి జనసేన కార్యకర్తలను ఆహ్వానిం చాలని ఊచించారు. ఈనెల 12వ తేదీ నుంచి నియోజవర్గ పరిధిలోని 12 కస్టర్లలో 12 సభలు ఏర్పాటు చేస్తామని, ముందుగా 12వ తేదీ నరేంద్ర పట్నంలో సభ ఉంటుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి దాడిశెట్టి

వైసిపిలో చేరిన పలువురు

ప్రజాశక్తి - కోటనందూరు

మంత్రి దాడిశెట్టి రాజా సమక్షంలో తొండంగి మండలం పెరుమళ్లపురం పంచాయతీ కొత్త చోడిపల్లి గ్రామానికి చెందిన పలువురు టిడిపి కార్యాకర్తలు వైసిపిలో చేరారు. వీరికి వైసిపి జెండాలను కప్పి పార్టీలోకి మంత్రి ఆహ్వానించారు. వైసిపి ప్రభుత్వంపై నమ్మకంతో పలువురు టిడిపిని వీడి వైసిపిలో చేరుతున్నారని మంత్రి అన్నారు.

పలువురిని పరామర్శించిన దాట్ల

ప్రజాశక్తి - తాళ్లరేవు



మల్లేశ్వరరావును పరామర్శిస్తున్న మాజీ ఎంఎల్ఎ దాట్ల

ముమ్మిడివరం మాజీ ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు మండలంలోని పలు కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు గుత్తుల మల్లేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించారు. స్థానిక పంచాయతీకి చెందిన కేమిశెట్టి సత్య మాణిక్యాలరావు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. చొల్లంగి పంచాయతీలో ఇటివల మరణించిన స్వర్ణ భయ్యన్న కుటుంబ సభ్యులను పరామర్శించారు. జి.వేమవరంలో ఇటివల మరణించిన అనుకూలి సత్యన్నారాయణ కుటుంబ సభ్యులు మహాలక్ష్మి రావును పరామర్శించి ప్రగాఢ సానభూతిని తెలిపారు. ఆయన వెంట పలువురు మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వరుపుల

మల్లంపేటలో గడప గడపకూ వైసిపి

ప్రజాశక్తి - రౌతులపూడి

మండలంలోని మల్లంపేట గ్రామంలో వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వరుపుల సుబ్బారావు ఆదివారం గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. తొలుతగా ఉప్పంపాలెం గ్రామ సర్పంచ్ ఏనుముల కోటిబాబు ఆధ్వర్యంలో జరిగిన వైసిపి శ్రేణుల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు వైసిపి విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పర్వత రాజుబాబు, జడ్‌పిటిసి గొల్లు లక్ష్మణ మూర్తి, వైస్ ఎంపిపి తిరుమల రాయలు, వైసిపి నాయకులు వాసిడి జమీలు, తాతాజీ పాల్గొన్నారు.

రోగులకు ఆహారం పంపిణీ



అల్పహారాన్ని అందిస్తున్న దేవత రాజేష్‌కుమార్

ప్రజాశక్తి - పెద్దాపురం

మిషన్ అన్నపూర్ణ సహాయ నిధి సంస్థ ద్వారా పట్టణ పరిధిలో 45 పోలియో వ్యాక్సిన్ శిబిరాలకు, కాండ్రకోట పిపి యూనిట్ పరిధిలో 27 శిబిరాలకు,పెద్దాపురం ప్రాథమిక చికిత్స కేంద్రంలో 100 మంది రోగులకు ఆహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మిషన్ అన్నపూర్ణ సహాయనిది వ్యవస్థాపకుడు దేవత రాజేష్ కుమార్ పాల్గొన్నారు.

జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి - కోటనందూరు



జెండా ఆవిష్కరణలో యనమల కృష్ణుడు, సోడిశెట్టి గణేష్

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి-జనసేన కూటమి విజయం సాధించడం తథ్యమని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి యనమల కృష్ణుడు అన్నారు. ఆదివారం మండలం లోని కెఎ మల్లవరం గ్రామంలో జనసేన పార్టీ కార్యాలయాన్ని యనమల కృష్ణుడు, తుని నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జ్ సోడిశెట్టి గణేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణుడు మాట్లాడుతూ జగన్ పాలనపై రాష్ట్ర ప్రజలు అసహనంతో ఉన్నారని అన్నారు. నిత్యావసర వస్తువులు ధరలు, పెట్రోల్, గ్యాస్ ధరలు పెరిగిపోవడంతో సామాన్యుల పరిస్థితి మరింతగా దిగజారిపోయిందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి విచ్ఛిన్నంగా మారిందని, అప్పులు ఊబిలో నెట్టేశారని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి, జనసేన కూటమి అభ్యర్థుల విజయానికి సైనికుల్లో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గాడి రాజబాబు, షేక్ నవాజ్ జానీ, జనసేన నాయకులు పెదపాతిని శ్రీనివాస్, లోవరాజు, రాము, నరేష్, లోకేష్, రాజు, పైల లోవరాజు, నాగేంద్ర, రాజశేఖర్, బాలాజీ పాల్గొన్నారు.

గుమ్మరేగులలో ఉచిత వైద్య శిబిరం



కంటి వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న వరుపుల

ప్రజాశక్తి - రౌతులపూడి

గుమ్మరేగులలో ఆదివారం కాకినాడకు చెందిన అంజు కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి 50 మంది విచ్చేసి పరీక్షలు చేయించుకున్నారు. వారిలో 21 మందిని కంటి శస్త్ర చికిత్సకు వైద్యులకు గుర్తించారు. ఉచిత రవాణాతో వారిని చికిత్సకు తీసుకెళ్లారు. ఈ వైద్య శిబిరంను సర్పంచ్ రాపర్తి రామకష్ణ ప్రారంభించారు. అనంతరం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వరుపుల సుబ్బారావు శిబిరాన్ని సందర్శించి కంటి వైద్య పరీక్షలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి గొల్లు చినదివాణం, వైద్యురాలు శ్రద్ధ, నాగేంద్ర, సూర్యనారాయణ, చక్రధర్, ప్రసాద్, ప్రకాష్, సుల్తాన్, రబ్బాని తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కోసమే సూపర్ సిక్స్ పథకాలు



ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎంఎల్ఎ చినరాజప్ప

ప్రజాశక్తి - పెద్దాపురం

రాష్ట్రంలోని పేదల అభివృద్ధి కోసమే టిడిపి సూపర్ సిక్స్ పథకాలను ప్రవేశపెట్టిందని ఎంఎల్ఎ నిమ్మకాయల చిన రాజప్ప అన్నారు. స్థానిక 19వ వార్డు పరిధిలో ఆదివారం నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లా డుతూ టిడిపిని గెలిపించడం ద్వారానే ఆంధ్ర రాష్ట్రం అన్ని రంగాల్లో సర్వతోముకాభివృద్ధి సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, రంది సత్యనారాయణ, కొరిపురి రాజు, బొడ్డు ఉదయ్, చాగంటి గోపాలకృష్ణ, అరవింద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి - కడియం



వాహనదారులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎస్ఐ

ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని సిఐ బి.తులసీధర్ హెచ్చరించారు. ఆదివారం రాత్రి స్థానిక పోలీసు స్టేషన్ వద్ద వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తున్న వారిని, వాహనాలు నడుపుతున్న మైనర్లను, అలాగే త్రిబుల్ రైడింగ్ చేస్తున్న వారిని గుర్తించి జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మైనర్లు వాహనాలు నడిపితే వారి తల్లిదండ్రుల మీద, మరియు వాహన యజమానుల మీద చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వైసిపి ప్రజలకు చేసింది ఏమీ లేదు

ప్రజాశక్తి - జగ్గంపేట

వైసిపి పాలనలో ప్రజలకు చేసింది ఏమీ లేదని జగ్గంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ మారోతి శివగణేష్ అన్నారు. ఆదివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసిపిలో యువజ నులు, శ్రామి కులు, రైతుల పేర్లు తగిలించుకున్నా వారికి చేసింది ఏమీ లేదన్నారు. శుష్క వాగ్దానాలు, శూన్య కష్టాలు అన్నట్టు వైసిపి పాలన ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో ఎపిపిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే యువజన, శ్రామిక, రైతులకు న్యాయం జరుగు తుందని అన్నారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో ఆయా వర్గాలకు న్యాయం చేసే హామీలతో సాగుతుందని తెలిపారు. ఎవరు ఎన్ని హామీలు ఇచ్చినా ఇందిరమ్మ అభయం పథకం ముందు బలాదూర్ అని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వత్సవాయి బాబు, నక్కా సత్యనారాయణ, గుర్రాల రత్నాజీ రావు, కొండ శ్రీను చంద్రమౌళి వెంకటరత్నం, నక్కిరెడ్డి విష్ణుచక్రరావు పాల్గొన్నారు.

వ్యవసాయ పరిజ్ఞానంపై అవగాహన



విద్యార్థులకు సూచనలు ఇస్తున్న శ్యామ్‌రాజ్ నాయక్

ప్రజాశక్తి - పెద్దాపురం

ఆధునిక వ్యవసాయ, సాంకేతిక పరిజ్ఞానంపై రైతులు అవగాహన పెంచుకోవాలని రాజమహేంద్రవరం వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ సిహెచ్.శ్యామ్‌రాజ్‌నాయక్ అన్నారు. మండల పరిధిలోని జె.తిమ్మాపురం, జి.రాగంపేట గ్రామాల్లో రాజమహేంద్రవరం వ్యవసాయ కళాశాల విద్యార్థులు రైతులకు అందిస్తున్న సేవలను ఆయన ఆదివారం పరిశీలించారు. గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా నాలుగు నెలల పాటు విద్యార్థులు రైతులకు సేవలందిస్తారన్నారు. ఈ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

ప్లాస్టిక్ వాడకంపై అవగాహన ర్యాలీ

పెద్దాపురం: మహారాణి కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-5 పిఒ ఎం.తాతాజీ ఆధ్వర్యంలో స్థానిక రాజీవ్ కాలనీలో ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన ర్యాలీ జరిగింది. రాజీవ్ కాలనీ, ఎన్‌టిఆర్ కాలనీలలో నిర్వహించిన పల్స్‌పోలియో కార్యక్రమాల్లో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నా రు..